# విశ్వాసం



ప్రీస్ట్ తాలూకు ఆ గది నిరాడంబరంగానూ, ప్రశాంతంగానూ ఉన్నది. కిటికీలోంచి సూర్యకిరణాలు గదిలోకి చొచ్చుకొని ఒచ్చేందుకు ప్రయత్నిస్తూ, కిటికీలకు కట్టిన కర్టెన్లఛాయలను గదిలోని పాలరాళ్లమీద ముద్రిస్తున్నవి. హఠాత్తుగా చూసేవారికి ఆ కర్టెన్ల నీడలు రాళ్లమీదనే చెక్కబడినవేమో అనిపిస్తుంది. గదిలో ఒకమూల పంజరంలో ఉన్న చిలుక రెక్కలాడిస్తూ విచిత్రమైన శబ్దాలు చేస్తూవున్నది. కింద వంటగదిలో అప్పుడే కాల్చబడిన రొట్టెల తాలూకు

రచన : పిరండిల్లో

అనువాదం ;

ఇంద్రజిత్

ఘుమఘుమలూ, పక్కనే ఉన్న చర్చిలోంచి కర్పూరము కాలిన సువాసనలూ, గదిలోని పాత డ్రాయర్లువున్న గుడ్డలమధ్య ఉంచిన లవెండర్ గుత్తుల సువాసనలూ మిశ్రితమై పేరుపెట్టలేని ఒకానొక వాసనతో గదిని నింపుతున్నవి.

ఆ గదిలో ఎప్పుడూ ఏ సంఘటనా జరగదేమో ననిపిస్తున్నది. సూర్యరశ్మి నిశ్చలంగా వున్నది; ప్రశాంతతకు ఎలాంటి ఆటంకమూ కలగటంలేదు; కిటికీలోంచి కిందఉన్న దొడ్డిలోకి చూస్తే దారిపక్కన పెరిగిన పచ్చిక నిశ్చలంగా ఉండటం, అటుపక్క పశువుల పాకలోనుంచి గాలికి ఎగిరిన గడ్డిపరకలు భూస్థాపితమైనట్లుగా ఉండటం కనిపిస్తుంది.

గదిలో డ్రాయర్‌కు ఇరుపక్కలా నల్ల వార్నిష్ వేసి పరిశుభ్రంగా ఉన్న పడకకుర్చీలున్నవి. ఆ కుర్చీలకు వెనుకపక్క వెండితో చేయబడిన క్రాస్‌లు వేళ్లాడేసి బ్రహ్మచారిణులవలె కనిపిస్తున్నవి. అవి అక్కడే తగిన రక్షణనుపొందుతూ, ఇతరులచేత తాకబడకుండా హాయిగావుంటున్న ధోరణిని వ్యక్తపరుస్తున్నట్లు కనిపిస్తవి. వాటికి ఎదురుగా క్రీస్టుతాలూకు ఇనుప మంచం తెల్లనిగోడకు ఆనేసి వున్నది; ఆ మంచంమీద ఒక నల్లని క్రాస్ వేళ్ళాడేసి ఉన్నది.

వీటన్నిటికన్నా ఆకర్షించేది డ్రాయర్ మీద ఉన్న క్రైస్ట్ తాలూకు బాలరూపం; ఇది మైనంతో చేయబడి తగినంత పెద్దదిగా ఉండి, తొట్టెలో, పట్టుగుడ్డలమీద పరుండబెట్టి



ఉన్నది; దోమలబాధ బాలుడికిలేకుండా ఉండేందుకుగాను, ఒక సన్నని తెర చుట్టూ దింపబడిఉన్నది; బాలుడు ఆ ప్రశాంత వాతావరణంలో సువాసనల గుబాళింపులో హాయిగా, ఒక చేతిని చెక్కిలికి ఆనించి హాయిగా నిద్రపోతు నట్లు కనిపిస్తుంది.

ఇనుపమంచానికి చివర ఉన్న పేము పడకకుర్చీలో డాన్ పియిట్రోకూడా నిద్రిస్తున్నట్లే తోస్తుంది. తన బట్టతలను పడకకుర్చీలో బాధాకరంగా ఒక వైపుకు వాల్చి పడుకున్నాడాయన. ఐతే ఆయనకు పడక కుదరడం లేదని ఇట్టే గ్రహించవొచ్చు; ఎంతో అలసి పోయి, వ్యాధిగ్రస్తుడైన ముదుసలి, నోరు సగానికి తెరిచి నిద్రించేందుకు చేసే వ్యర్థప్రయత్నమంతా ఆయనలో చూడొచ్చు. కాంతిహీనమై మంటలు పుట్టే ఆయన గట్టి కంటిపాపలను మూసేశక్తిని సన్నని కనురెప్పలు కోల్పోయి నట్లనిపిస్తుంది. ముక్కు పుటాలు బుసలు కొట్టేవిధంగా,అక్రమ విధానంలో గాలిపీలుస్తూ, ఆయన గుండెకాయకు ద్రోహాన్ని తలపెడుతూ న్నట్లు కనిపిస్తున్నవి.

పసుపురంగుకు తిరిగిన ఆయన ముఖంలోని ఎముకలు స్పష్టంగా కని పిస్తూ,నిద్రాసమయంలో, ఆముఖంలో దుష్టమైన, వికారమైన భావ మేదో, ఆయన స్వభావానికి విరుద్ధమైనది ప్రతిఫలిస్తూ ఉన్నది; తాత్కాలికంగా ఆత్మ గైరుహాజ రవగా, ఇన్నాళ్లుగా ఇన్నేళ్లుగా ఆ ఆత్మ ఆజ్ఞల్ని అనుస రించటానికి అలవడిన శరీరం - ఈ సదవకాశాన్ని జారవిడవకుండా, శరీరంమీద కసిని తీర్చుకుంటూన్నదా అనిపిస్తున్నది. ఇలాటి దుస్థిలో ఆయన కిందిపెదవి శక్తిహీన మైనదానివలె వేళ్ళాడుతూ, లాలాజలాన్నిజారుస్తూ, తానెంతో అలసిపోయినట్లు సూచిస్తు న్నది. ఇదంతా ఆయనపొందే ఆవేదన లోని పశుబాధను దాచలేకపోతూ న్నది.

డాన్ పంగ్లినో తుఫానువెలె గది లోకి దూసుకొనివొచ్చి, ఈ దృశ్యాన్ని చూసి హఠాత్తుగా ఆగిపోయి, ఆ తరువాత మునివేళ్ళమీద ముందుకు నడవసాగాడు. పదినిమిషాలపాటు అతను - ఆ వృద్ధు పడే అవస్థను పరిశీ లిస్తూ నిశ్శబ్దంగా ఉన్నాడు; క్రమంగా అతని అసహ్యా తంతా కోపంగా మారింది. చేతుల్ని బలంగా బంధించి, ఆ కోపంలో తన గోళ్లతో తనచేతుల్ని బాధించాడు. ఉచ్ఛస్థాయిలో "డాన్ పియిట్రో! నాకీ వృత్తి అక్కర్లేదని నిర్ణయించుకున్నాను!" అని అరిచి ఆ వృద్ధుణ్ణి మేల్కొల్పా లనే తీవ్ర వాంఛ అతన్ని వేధించింది.

ఐతే ఆ వృద్ధుడు, పుణ్యాత్ముడు, హఠాత్తుగా మేల్కొని, తాను కోపోద్రిక్తుడై, అసహనంతో ఊగిపోతూండటాన్నీ, తన మొహంలో ఉట్టిపడే అసహ్యాన్నీ చూస్తాడేమో నని, అతను భయపడి, ఎంతో ప్రయత్నంమీద ఊపిరికూడా బిగపట్టిన విధంగా ఉండి పొయ్యాడు. మూల నున్న పంజరం లోని చిలుక, దాని కాళ్ళతో జింక్ ప్లేట్ మీద చేసే చిన్న శబ్దంకూడా భరించరానిదిగా తోచిం దతనికి; ఆ పంజరాన్ని కిటికీలోనుంచి విసిరి పారేద్దామా అనే తీవ్రవాంఛ అతన్ని వేధించింది; కాని ఆ చప్పుడు వృద్ధుణ్ణి మేల్కొల్పుతుందేమో నని భయపడి ఊరుకున్నాడు.

నిన్నటిరోజున ఇదేగదిలో నాలుగు గంటలసేపు అతను పచార్లుచేస్తూ, తన శరీరాన్ని బంధించి ఉంచిన ప్రీస్ట్ ధరించే గౌనును ఎలాగైనా తన్ని పారేద్దామని ప్రయత్నిస్తూ, అది సాధ్యంగాక తన యీ వృత్తిని విడనాడే విషయంలో తీవ్రంగా చర్చిస్తూ గడిపాడు. కాని అదంతా తనకు వృత్తి సంబంధమైన విశ్వాసం నశించినందువల్లకాదు; ఎంతోచదివి, తీవ్రంగా ఆలోచించటంవల్ల, ఇంతకన్న స్వేచ్ఛగానూ, బలవత్తరంగానూ ఉండే విధానాన్ని కనుగొన్నట్లయి, ప్రస్తుత వృత్తి



"ఒకకారూ, మంచిబంగాళా ఉండి, రోజూ ఒక చీరకొంటూ, సినీమాలకి తీసుకెళ్ళే భర్తను చేసుకోవాలనుంది నాకు !"

"అమ్మయ్యోయ్ అన్ని కోరికలే ! నా కంత ఆశలేదు సుమీ ! పదిలక్షలు ఉండి నేను చెప్పినట్లల్లా వినే భర్తమాత్రం కావాలి నాకు ! అంతే !"

లోనిబాధ, తనను బంధించి ఉంచిన గొలుసులా పాత విశ్వాసరూపంలో ఉన్నవాటినుంచి విడుదలకై తహతహలాడుతూన్నాడు. తనవైపు వాదం తీవ్రతమమైంది-డాన్ పెయిత్రో ఇచ్చే జవాబులవల్లకాదు; బహుశా తనమీద తనకు గలిగిన అసహ్యంవల్ల, తనకు తాను జయించటం అసంభవ మనిపించటంవల్లనే నేమో ? తనకు విద్యా

బోధకుడుగానూ, అనేక సంవత్స రాలుగా మత బోధకుడుగానూ ఉంటున్న డాన్‌పియిట్రో ఎన్నటికీ తనలోని వేదనను, ఆతృతను, నిరాశను అర్థంచేసుకోలేడని తెలుసు. అందుకనే తాను అంతగా రెచ్చిపోయ్యాడు.

నిజానికి అప్పుడప్పుడు తన మనసులోని విషయాన్ని బైటపెట్టేందుకు డాన్‌పియిట్రో అనుమతించాడు; కళ్లు మూసుకొని తాను చెప్పేది వినేందుకు సిద్ధమైనట్లు సూచిస్తూ, నిర్జీవంగా ఉన్న పెదవులమీద సున్నితమైన చిరునవ్వు చిలకరించాడు; ఆ పెదవులకు స్పష్టమైన చిరునవ్వు నవ్వేశక్తి మరి లేదనిపించింది; దయాపూరితమై విరుద్ధ ధ్వనికి ప్రతిధ్వనించే చిరునవ్వది; మధ్య మధ్య "అహం, అహంకారం!" అని నిర్లక్ష్యంగా, ఏ భావమూ స్పష్టంగా కుండా గొణిగా డాయన.

మరొక విశ్వాసమా? ఐతే విశ్వాసమనేది ఒక్కటే ఐనప్పుడు దానికి ఇన్ని రూపా లేమిటి? అంతకన్న స్వేచ్ఛాయుతమైనదా? అంతకన్న బలవత్తరమైనదా? నిజానికి 'అహం' అనేది అక్కడే మొలకెత్తుతున్నది; యవ్వన చాంచల్యం, ఉడుకురక్తపు కుప్పిగంతులూ మొదలైనవి నిష్క్రమించాక, ఆ సైతానులు తనను విడనాడాక, రక్తంలోని ఉడుకు చల్లారి, యవ్వనపు చాంచల్యంతో కళ్లు నిప్పుకణాలవలె జాజ్వల్యమానంగా వెలుగొందలేని సూయాన శిరోజాలు తెల్లబడి లేదా ఊడిపోయి బట్టతలగా మార్పుచెందాక బహుశా అప్పటికి తాను గర్వించ లేడు; యీ అందచందాలూ అంతరిస్తవి. నిజానికి ఆయన తనను బాలునివలెనే భావించాడు; మంచి బాలుడు కోపంలో ఏదో అఘాయిత్యం చేస్తానని బెదిరించినా, నలుగురినోళ్ళా పడే ఆ పాడుపని చేయడని తెలిసే విధంగానే ఆయన మాట్లాడాడు. తనకోసం ఎన్నో త్యాగాలు చేసిన తన తల్లిని దుఃఖ సముద్రంలో ముంచే దురుద్దేశ్యం తన నుంచి విడివడుగాక!

నిజానికి తన తల్లిసంగతి ప్రస్తావించబడినప్పుడు, డాన్‌పంగ్లినో కళ్ళల్లో నీళ్లూరినవి. ఐతే తన ముసలితల్లి విషయంలోనే తా నీ నిర్ణయానికి వొచ్చాడు. ఆమెకు ఇంకా మోసం చేసేందుకు మనసొప్పలేదు; ఆమె తనను ఒక చిన్న యోగివలె పూజించటం తనకెంతో బాధాకరంగా ఉంటున్నది.

ఈ వృద్ధుని నిద్ర ఎంతక్రూరమైన దృశ్యంగా ఉన్నది! తాను కనుగొన్న సరికొత్త సత్యాల ప్రదర్శనంతా—ఎవరికీ అవసరంలేదని విసిరివేయబడిన, ఎన్నోబాధల్నీ, ఆవేదనల్నీ భరించి

నిద్రిస్తున్న ఆ వృద్ధుని శరీరంలోనే కనిపిస్తోంది.

ఇదే సమయంలో డాన్ పియట్రో పెద్దక్క తలుపుతీసుకొని గదిలోకి ప్రవేశించింది. నల్లని దుస్తుల్ని ధరించి, తన తమ్ముడికన్న వొంగిపోయి, చిన్న మైనపు బొమ్మల్లే కన్పట్టిందామె. హఠాత్తుగా ఆమెను చూస్తే, కన్నీరింకా ఇంకని కళ్లు—ఆ వ్యక్తి తన తల్లేనని ఒక్కక్షణం భ్రమించినవి. ఆమె సౌజ్ఞలద్వారా తన నామె అడుగుతూన్నట్లు లీలగా కనిపించింది. కళ్లు తుడుచుకొని ఆమె అడిగే ప్రశ్న ఏమిటో స్పష్టంగా చూసేందుకు ప్రయత్నించాడతను.

'ఏం చేస్తున్నాడు? నిద్రిస్తున్నాడా?' అన్నదామె సౌజ్ఞల్లో.

డాన్ పంగ్లినో ఔనన్నట్లు తల తిప్పాడు.

"నీవో—నీ వెందుకు ఏడుస్తున్నావు?"

కాని యీ క్షణంలోనే ముసలివాని చిత్రమైన కన్నులు తెరువబడినవి; ఇంకా మూతబడని నోటితో ఆయన కుర్చీ వెనుక భాగంనుంచి తల ముందుకు చాచాడు.

"ఓ! పంగ్లినో! నీవా! ఏమిటి సంగతి?"

ఆయన అక్కగారు మెల్లిగా కుర్చీ పక్కకు వెళ్లి, ఏదో రహస్యం ఆయన



"ఆటలు కావలసిన వాడివి బడికి రావటమెందుకురా? ఇంటిదగ్గరే ఆడుకోగూడదు?"
"ఇంటిదగ్గరయితే మా అమ్మ ఆడపిల్లలతో ఆడుకోనివ్వదండీ?".... కొట్టకండి మాష్టారూ ఇంక యింటిదగ్గరే.... అబ్బా....

చెవుల్లో ఊదింది. ఆ తరువాత ఎంతో కష్టంమీద డాన్ పియిట్రో తన కాయాన్ని భూమిమీద నిలబెట్టి, మెల్లిగా కాళ్ళీడ్చుకుంటూ డాన్ పంగ్లినో దగ్గిరికి వొచ్చి, అతని భుజం మీద చేయివేసి ఇలా అన్నాడు.

"బాబూ! నాకొక ఉపకారం చేసిపెడతావా? ఒక వృద్ధురాలు, కడు బీదది పల్లెనుంచి వొచ్చి నా కొరకై వేచివున్నది. చూస్తున్నావుగా నా స్థితి. సరిగ్గా కాళ్ళమీద లేచినిలబడలేకపోతున్నాను. నా బదులు నీవు వెళ్తావా? ఆమె కింద దొడ్డివాకిటి దగ్గర ఉన్నది. నీవు ఇటునుంచి కిందికి

వెళ్లొచ్చు. సరాసరి వెళ్లు! నీవింకా ఎంతో మంచివాడివి. భగవానుడు నిన్ను కరుణించుగాక!"

డాన్‌పంగ్లినో మారు మాటాడకుండా వెళ్లాడు. బహుశా ముసలాడు చెప్పిందంతా అతనికి బాగా అర్థమై ఉండక పోవొచ్చు. చీకటిగా ఉండి, సుడులుతిరిగిన ఆ మెట్లమీద ఒక చేతి మీద తల ఆన్చి, పిల్లవానివలె ఏడుస్తూ మెల్లిగా ఒకో మెట్టే దిగసాగాడు. తీరా మెట్లమీదినుంచి నేలమీద కాలుమోపే టప్పటికి మనసులోని భారమంతా దిగి పోయినట్లనిపించింది.

ఆ దొడ్డిఅంతా విచిత్రంగా, తాను ఇప్పుడే మొదటిసారి చూస్తున్నట్లు తోచింది. చలిచలిగా ఉన్నప్పటికీ, ఎంతో వెలుగుతో నిండిఉన్నది— అక్కడ ఆ వృద్ధురాలు కనిపించగానే, ఆమె అక్కడికి ఎందుకొచ్చిందో అతనికి అర్థంకాలేదు. ఆమె ఏదో అస్వాభావికమైన అబద్ధంవలె కన్పట్టింది.

ఆమె ఒక కర్షక స్త్రీఅని చూడగానే గ్రహించవొచ్చు; మురికిగుడ్డలు ధరించి కంటిరెప్పలనుంచి మురికి కారుతూ చూసేందుకు భయంకరంగా తోచింది. ఆమె ఏదో గొణుక్కుంటూ గడ్డాన్ని ముక్కు చివరి భాగంవరకూ పైకి ఎత్తింది. ఒక చేతిలో రెండుకోళ్లు- కాళ్ళనుపట్టుకొని ఆమె పైకెత్తింది; రెండో చేతిలో మూడు వెండినాణాల్ని చూపింది; ఇదంతా సంపాయించేందుకు ఆమెకు ఎంతకాలం పట్టివుంటుందో ఆ దేవుడికే తెలియాలని పిస్తుంది. నేలమీద ఆమె పాదాలదగ్గర మురికిపట్టిన గుడ్డసంచీలో సీమబాదంకాయ లున్నవి.

డాన్‌పంగ్లినో అసహ్యం ఉట్టిపడే విధంగా ఇదంతా తేరిపార చూచాడు.

"నీ కేంకావాలి?"

ఆ వృద్ధురాలు తనసు పరిశీలించమని బలాత్కరించే విధంగా ఏదో గొణుగుతూ, ఎండిపోయిన చెక్కిళ్ల మధ్య, దంతాలులేని నోటిలో నాలుకను అటుఇటూ కదిపింది.


"మీరు ఏమన్నారూ?—నాకు సరిగా వినిపించలేదు—మీరు క్రోస్ తల్లా?"

ఔను-ఆమె క్రోస్ తల్లే! డాన్ పియిట్రోకు ఆమె బాగా తెలుసు. క్రోస్ తల్లి సియామా. చాలాసంవత్సరాలక్రితం ఆమె భర్త నారో నదిలో మునిగి చనిపొయ్యాడు. కన్నాకెల్లో మైదానం మీదినుంచి – ఏడుమైళ్ళ దూరం యీ సంచీ భుజానవేసుకొని ఆమె కాలినడకను వొచ్చింది. ఆ రెండు కోళ్లనూ, సంచీనిండా ఉన్న సీమబాదంకాయల్నీ, చేతిలోని మూడు వెండి నాణాలనూ శాన్‌కలోజిరో యోగికి

అర్పించి, ప్రార్థిద్దామని ఆమె వొచ్చింది. ఆయోగి భూలోకంలో మానవమాత్రుడికి లొంగని, ఆమె కుమారుని వ్యాధిని కుదిర్చాడు(ఇదంతా డాన్‌పియిట్రోకు బాగా తెలిసిన విషయం). వ్యాధినుంచి కోలుకుంటూండగానే ఆమె కుమారుడు అమెరికాకు వెళ్ళిపొయ్యాడు. అక్కడికి వెళ్లగానే ఉత్తరం రాస్తాననీ, ఆమె హాయిగా బతికేందుకు నెలనెలా సరిపడేటంత పైకం పంపుతాననీ అతను వాగ్దానం చేశాడు. 16 నెలలు గడిచినా, అతనినుంచి వార్తలేమీ లేవు; అతను బతికేఉన్నాడో లేదోకూడా ఆమెకు తెలియదు. అతను ఆమెకు పైకం ఏమీ పంపకపోయినా, అతనింకా సజీవుడేనని తెలుస్తే, ఆమె ఓర్పుతో వేచివుండగలిగేది. ఒక్క ముక్కకూడా రాసిన పాపాన పోలేదతను.... ఎలాంటి వార్తలూ లేవు!

ఇదంతా ఎందుకు జరిగిందంటే- తన కుమారుడు చావుబతుకులమధ్య కొట్టుమిట్టాడుతూండగా, అతను బతికినట్లయితే శాన్‌కలోజిరోయోగికి మొక్కిన మొక్కుబడి తీర్చనందువల్ల! ఇదే కారణమైఉండి తీరాలి; ఈ సంగతి తనకుతానుగా ఆమే గుర్తించగలిగింది.

ఐతే ఆమె యీ మొక్కుబడి ఎందుకని ఇన్నాళ్లూ తీర్చలేక పోయిందో కూడా డాన్‌పియిట్రోకు తెలుసు.



"ఆఁ ఇందాక ఐదు నిముషాల క్రితం బయటకు వెళ్తూ .... మిమ్మల్నేనాండి నేను కాలు తొక్కింది?"

"ఆఁ ఔను" అన్నాడు కోపంగా.

"రైట్.... అయితే ఈ వరసలోనే నేను ఇందాకా కూర్చున్నది" అని నా సీటులోకి పోయి కూర్చున్నాను.

---

ఉన్న పైకమంతా కొడుకు వ్యాధే దిగమింగింది; వాడు కాస్త ఆరోగ్యవంతుడయే సమయానికి ఏడ్చేందుకు స్వంత కళ్లుతప్ప ఆమె దగ్గర మరేమీ మిగలలేదు; ఆ ఏడ్పుకూడా కన్నీటిద్వారా కాదు. అదంతా లోగడే ఖర్చయిపోయింది.... రక్తపుధారలలోనే జరగాలి! నిజమే రక్తకన్నీరే అది అనేందుకు ఎలాంటి సందేహమూ లేదు!

ఈమె, తన ఎదుట ఉన్న యీవృద్ధురాలు, నిస్సహాయ స్థితిలో ఉండి, మొక్కుబడి చెల్లిచేందుకు మూడు వెండి

నాణాలను ఏలా సంపాయించింది? పూట గడవటమే కష్టంగాఉన్న దారుణ పరిస్థితుల్లో ఆమె యీ చిన్న మొత్తాన్ని కూడబెట్టేందుకు పదహారు నెలలు బట్టింది! ఎంత బాధపడిందో ఆ పర మేశ్వరుడికే తెలియాలి! ఐతే ఇప్పు డామె దగ్గిర రెండుకోళ్లూ, మూడు వెండినాణాలూ, ఒక సంచీ సీమబాదం కాయలూ సిద్ధంగా ఉన్నవి. దయా మయుడైన కలోజిరో యోగి యీ మొక్కుబడితో ఎంతో సంతోషించి— ఆమె కుమారుడు అమెరికాలో క్షేమం గానూ, ఐశ్వర్యవంతంగానూ ఉన్నా డనే వార్తను వెంటనే ఆమెకు జేర వేయిస్తాడు!

—ఈ విషయా లన్నిటినీ ఆమె మాట్లాడుతుంటే డాన్‌పంగ్లినో కాలు కాలిన పిల్లల్లే అటూ ఇటూ తిరుగుతూ, కోపోద్రిక్తమైన చూపుల్ని విసురుతూ, చేతుల్ని బంధించుకుంటూ, తిరిగి ఏడుస్తూ, ఆమెను భుజాలు పట్టుకొని అటూ ఇటూ క్రూరంగా ఊపి "ఐతే నీనమ్మక మదన్నమాట!" అనిఅగుడుదా మనే తీవ్ర వాంఛతో ఊగిపోయ్యాడు.

కాని అలా క్కాదు. ఇతరులు— యీ తప్పంతా ఇతరులది; పాప మా వృద్ధురాలు, బీదది—ఆమె తప్పుకాదు! ఆ ఇతరుల్ని పట్టుకొని అటూ ఇటూ తీవ్రంగా ఊపాలి; ఉదాహరణకు తన లాటి ఇతర ప్రీస్ట్‌లు—వాళ్లే ఇలాటి బీదసాదల్ని విశ్వాస మనే పాశంలో గాఢంగా బంధించి, పీల్చి పిప్పిచేస్తున్న పాపులు! భగవాన్! యీమె తాలూకు రెండు కోళ్ళనూ, మూడు వెండి నాణాలనూ, సంచీలోని సీమబాదం కాయల్ని స్వీకరించి, ఆమె తరఫున దైవప్రార్థన జరపడ మెలా?

అతను వొణికిపోతూ పెద్దగా అరి చాడు. "ఆ సంచీ తీసుకొని వెళ్ళిపో!"

ఆమె ఆశ్చర్యచకితయై అతనివైపు చూసింది.

"నేను చెప్పేది విను. నీవు వెళ్లి పోవచ్చు-" అన్నాడు డాన్‌పంగ్లినో మరింత రెచ్చిపోయి. "కలోజిరో యోగికి నీ కోళ్లూ అవసరంలేదు; సీమ బాదంకాయలూ అక్కర్లేదు. నీ కొడుకు తన క్షేమాన్ని తెలియపరచ దలుచుకుంటే అతనే తప్పక ఉత్తరం రాస్తాడు. ఇక ప్రార్థన విషయం- డాన్‌పియిట్రో కదలలేని స్థితిలో ఉన్నారు—వెళ్లు—వెళ్లిపో!"

ఈ మాటలకు నిర్ఘాంతపోయినట్లు కనిపిస్తూ ఆమె ఇలా అడిగింది. "ఐతే మీరు చెప్పే దేమిటి? ఇదొక మొక్కు బడి అని మీకు అర్థమవలేదా? మొక్కు బడి స్వామీ! మొక్కుబడి!"

ఆ 'మొక్కుబడి' అనే పదం ఉచ్ఛ స్థాయిలో ఎంతో స్పష్టంగా వినవవ

టంతో డాన్ పంగ్లినో దృష్టిని ఆకర్షించకుండా ఉండలేక పోయింది. డాన్ పియిట్రోకి మారుగా తానక్కడ ఉన్నానని గ్రహించి, తన కోపాన్ని తగ్గించుకున్నాడతను—మృదువైన మాటలతో ఎలాగైనా ఆ వృద్ధురాలికి నచ్చచెప్పే ఉద్దేశ్యంతో - కోళ్లనూ, వెండినాణాల్నీ, సీమబాదంకాయల్నీ తీసుకెళ్ళమనీ - నిజంగానే ఆమె పక్షాన దైవప్రార్థన జరగాలని ఆమె కోరుతే, యీ బహుమతు లేమీ లేకుండానే తానా పని చేస్తానని చెప్పాడు.

ఈ మాటలకు ఆమె భయపడిపోయి తిరిగి ఇలా అన్నది. "ఎందుకని?—మీ ఉద్దేశ్యమేమిటి? ఇదొక మొక్కుబడి ఐనప్పుడు, దాన్ని చెల్లించకుండటంవల్ల ప్రయోజనమేమిటి? నేను చేసిన వాగ్దానాన్ని భగవత్స్వరూపుల పట్ల చెల్లించని పక్షాన నాకెలా మేలు జరుగుతుంది? క్షమించండి. నేనెవరితో మాట్లాడుతున్నాను? బహుశా నేనొక ప్రీస్ట్‌తో మాట్లాడటం లేదేమో?"— ఒకవేళ వారు నిజంగా ప్రీస్టే ఐతే, నన్నిలా నిరాదరిస్తారెందుకని? బహుశా యీ మొక్కుబడిని నేను హృదయపూర్వకంగా చెల్లించటం లేదని మీరు అనుమానిస్తున్నారా? భగవాన్! భగవాన్! ఏమి టిదంతా? నేనెన్ని అవస్థలుపడి యీ మొక్కుబడి చెల్లించగలుగుతున్నానో మీతో చెప్పటమే పెద్ద నేరంగా భావిస్తున్నారా?"

ఇలా మట్లాడుతూ ఆమె నిప్పుకణాలవలె ఉన్న కన్నులనుంచి నీరు కారుస్తూ నిరాశ ధ్వనించేట్లుగా ఏడ్వసాగింది.

తన విశ్వాసం అనుమానించబడి, గాయపరుచబడినందుకు ఆ ముసలిది గుండె లవిసేట్లుగా ఏడుస్తుంటే — డాన్ పంగ్లినో తన తొందరపాటుకూ, కఠినత్వానికీ పశ్చాత్తాపపడి, ఆముసలిదానిపట్ల హఠాత్తుగా గౌరవభావం పెంపొందింది, అది అతన్ని సిగ్గుపడేట్లు చేసింది. మెల్లిగా ఆమె దరిజేరి, ఓదార్చి, ఆమె అనుమానించే విషయాలను గూర్చే తాను ఆలోచించలేదనీ, ఆమె తెచ్చిన మొక్కుబడి సామాగ్రిని అక్కడే వొదిలి వెళ్ళమనీ అన్నాడు; చివరకు ఆ వెండినాణాలుకూడాను! ఈలోగా ఆమె చర్చిలోకి వెళ్తే అక్కడ తాను ఆమె తరఫున భగవత్ ప్రార్థన చేస్తానన్నాడు.

అతను వెంటనే దుస్తులున్న గదిలోకి వెళ్ళి చర్చిలో ప్రార్థన చేసేప్పుడు ప్రీస్ట్ ధరించవలసిన దుస్తుల్ని ధరించసాగాడు; ప్రార్థనానంతరం ముసలిదాని మొక్కుబడి సామాగ్రిని ఆమెకే ఇచ్చి పంపివేయటం మంచి పద్ధతని

అతను ఆలోచించాడు. ఐతే తనా ముసలిదానికి ఇచ్చే దానానికి మారుగా తనకు లేని దేదో తాను తీసుకోవలసి ఉంటుందికదా! ఎందుకంటే ఆదైవ ప్రార్థన హృదయపూర్వకంగా – ఆ ముసలిదాని త్యాగాలకూ, కష్టాలకూ తగిందిగా, ఆమె మొక్కుబడి చెల్లించటంలో చూపిన పట్టుదలకు అనుగుణంగా ఉండేట్లుండాలికదా! వెధవ మూడు వెండినాణాలకోసం నటించటమనేది ఎంతనీచం.

డాన్‌పంగ్లినో దుస్తులు ధరించి, చర్చిలోకి వొచ్చాడు; కాని అతని మనస్సు ఎంతో కుంగిపోయి. నిశ్చితాభిప్రాయమనేది లేకుండా వేగిపోతూ ఉన్నది; విశాలంగా, ఖాళీగా ఉన్న ఆ చర్చిలోని పీఠంమీదికివెళ్ళేందుకుతాను అర్హుడా? కాదా? ప్రస్తుతం తనకే విశ్వాసంలేదు; తాను ఇతరుల విశ్వాసాలకు బాసగా నిలబడగల సమర్థుడా?

ఎదురుగా-పీఠానికి ఎదురుగా మోకరించిన ఆముసలిదాన్ని, ఫాల భాగం నేలకానిన స్థితిలో చూశాడతను. తన ఊపిరితిత్తులు పీల్చని గాలేదో ప్రవేశించి, తన రొమ్ములు ఎగెసేట్లుచేసింది. వెన్నులో ఏదోవాడిగాఉండే ఆయుధం గుచ్చుకున్నట్లు ఘల్లుమన్నది. ఇంతకాలము విశ్వాసమనేది ప్రేమపూర్వకంగానూ, సూర్యునివలె తేజోవంతంగానూ ఉంటుందని తానెందుకు భావించాడు? ఆ విశ్వాసం ఇప్పుడు – ఇక్కడ తనకెదురుగా ఉన్నది, బీదరికపు బాధతో క్రుంగికృశించి, దుఃఖంతో వొంగిపోయి, నేలలోకరుచుకుపోయిన భీతి–అదే విశ్వాసం! దాని రూపురేఖా విలాసాలు కళ్లెదుట ఉన్నవి!

తాను చేయబోయ్యే గొప్ప దానంతో ఉద్రిక్తపరుచబడి, తనను వెనుకనుండి ఎవరో తోసినవిధంగా, డాన్‌పంగ్లినో పీఠంమీదికి వెళ్లాడు. అతని శరీరమంతా – ఆత్మతోసహా ఒణికిపోయింది; పీఠాన్ని అలంకరించటం తనకిదే మొదటిసారా అనిపించింది!

అతను ఆ 'విశ్వాసం' కోసమే ప్రార్థించాడు. కళ్లుమూసుకొని ఆ ముసలిదాని ఆత్మలోకి ప్రవేశించి, అక్కడ ఆ ఇరుకైన, కటికచీకటిమయమైన ఆ ఆత్మాలయంలో, ముసలిది తన విశ్వాసాన్ని దగ్ధపరిచిన తావులోకి వెళ్లాడు! అది ఏ దేవుని ఆలయమైతేనేమి, ఎక్కడుంటేనేమి ఆ స్వామినే ప్రార్థించాడు; ఆ ఆత్మకు శాంతి కలగాలని, మేలు కలగాలని వేడికోళ్లు చేశాడు.

ప్రార్థన పూర్తయ్యాక ముసలిది తెచ్చిన మొక్కుబడిసామాగ్రిని, మూడు వెండినాణాలతోసహా స్వీకరించాడతను; ఈచిన్న దానాన్ని నిరాకరించి, విశ్వాసమనే గొప్పదానాన్ని కించపరిచేందుకు అతనికి మనస్కరించలేదు. ★